క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే హస్తకళలకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

అనంతపురం కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం హస్తకళలకు ఎంతో ప్రాధాన్యమిస్తోంది. హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం నగరంలోని లేపాక్షి ఎంపోరియంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళితో కలిసి సందర్శించారు. లేపాక్షి సిబ్బందికి పలు సూచనలు, సలహాలందించారు. హస్తకళలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును అందిస్తోందన్నారు. ఏపీ హెచ్‌డీసీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వృద్ధ హస్తకళాకారులకు ప్రతి నెలా రూ.500 పింఛన్ అందిస్తోందన్నారు. లేపాక్షి బొమ్మలను అందరూ కొనుగోలు చేసి హస్తకళాకారులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లేపాక్షి ఎంపోరియం మేనేజర్ శ్రీనివాసులు, ముస్లిం సంఘం నాయకులు రాగిమాన్ చాంద్‌బాబా ఆలీ, సురేష్, కాటమయ్య, అమర్ తదితరులు పాల్గొన్నారు.

సంతల ఆదాయం రూ.3.16 లక్షలు

అనంతపురం అగ్రికల్చర్: స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఈ వారం జరిగిన పశువులు, జీవాల సంతల ద్వారా రూ.3.16 లక్షల ఆదాయం వచ్చినట్లు యార్డు చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, సెలెక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఆర్.జయలక్ష్మి తెలిపారు. అందులో శనివారం జరిగిన గొర్రెలు, మేకల సంత నుంచి రూ.1,80,300 వసూలు కాగా.. ఆదివారం జరిగిన పశువులు, ఎద్దుల సంత ద్వారా రూ.1,35,600 మేర వసూలైనట్లు పేర్కొన్నారు.

కమనీయం.. రుక్మిణీ కల్యాణం



రుక్మిణీ కల్యాణం నిర్వహిస్తున్న చిన్నజీయర్ స్వామీజీ శిష్యబృందం

అనంతపురం కల్చరల్: సాయిట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గీతామందిరంలో హైదరాబాద్ నుంచి విచ్చేసిన చిన్నజీయర్ స్వామీజీ శిష్యబృందం రుక్మిణీ కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. గోపూజలు, విశ్వక్‌సేన ఆరాధనతో ఆరంభమైన కల్యాణోత్సవంలో ఎదుర్కోలు, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలను రుత్వికులు నిర్వహించి భక్తిభావాన్ని పెంచారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అన్నాజీ అనుగ్రహభాషణంలో రుక్మిణీ కల్యాణం ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో సాయి ట్రస్టు అధినేత విజయ్‌సాయికుమార్, నాట్యాచార్యులు సంధ్యామూర్తి, ఆధ్యాత్మికవేత్త మణూరు నాగరాజు, ఉమాదేవి, నారాయణ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో మధ్వ నవమి



అలంకరణలో దేవతామూర్తులు

అనంతపురం కల్చరల్: త్రిమతాచార్యులలో ఒకరైన మధ్వాచార్యులు బదికావనం ప్రవేశం చేసిన రోజుగా ఆరాధనలందుకునే మధ్వనవమి వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. పాతూరులోని వ్యాసరాజమఠం, మొదటి రోడ్డు మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠం తదితర చోట్ల మధ్వనవమి పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం బృందావన సమేత లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, విశేష అభిషేకాలు, అర్చనలు, శ్రీగంధ పూజలు జరిగాయి. సర్వాంగసుందరంగా అలంకరించిన రథంపై స్వామిని భక్తిగీతాలు, ఆటపాటల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. మధ్వాచార్యుల జీవిత విశేషాలను పండితులు వివరించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమంలో రఘునాథ్, కృష్ణారావు, సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



రామగిరి: మండలంలోని పేరూరులో ఆదివారం మధ్వజయంతి సందర్భంగా హనుమ, భీమ మధ్వ దేవస్థానంలో ఆలయ అర్చకుడు గండప్ప స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే స్వామిని వివిధ రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సిద్ధం సభా ప్రాంగణం వద్ద ఆకట్టుకున్న ఫ్లెక్సీలు



అభిమానుల ఆనందోత్సాహం



సభా ప్రాంగణం వద్ద సిద్ధం బెలూన్లను ఎగురవేసిన దృశ్యం

సిద్ధం విజయవంతం

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- జై జగన్ నినాదాలతో దద్దరిల్లిన రాప్తాడు
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు తరలివస్తున్న జనం

రాప్తాడు/కనగానపల్లి/రామగిరి/ఆత్మకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'సిద్ధం' ఎన్నికల సన్నాహక సభకు జనం పోటెత్తారు. ఉత్సాహంతో పార్టీ శ్రేణులు తరలిరావడంతో ప్రసన్నాయపల్లి జంక్షన్, రామినేపల్లి జంక్షన్, కందుకూరు జంక్షన్, ధర్మవరం పంగల్ రోడ్డు జంక్షన్, గంగలకుంట రేల్వే గేటు వరకూ వాహనాలు నిలిచిపోయాయి. అటు బెంగళూరు 44వ జాతీయ రహదారి, ధర్మవరం, కదిరి జాతీయ రహదారులు వాహనాలతో నిండిపోయాయి. మధ్యాహ్నం 3:30 గంటల వరకు రాయలసీమలోని అనంతపురం, కర్నూలు, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల నుంచి దాదాపు 52 నియోజకవర్గాల నుంచి ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ మార్గాల ద్వారా వచ్చారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది, వైస్ ఎంపీపీలు బోయ రామాంజనేయులు, మన్నల వరలక్ష్మి ఆధ్వర్యంలో వందలాది బస్సులు బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చారు. జాతీయ రహదారి ఇరువైపులా ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, స్వాగత ద్వారాలు ఆకట్టుకున్నాయి. నాలుగు జిల్లాల నుంచి 'సిద్ధం' సభకు వచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన ప్యాకెట్లు అందజేశారు. సిద్ధం సభా ప్రాంగణం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భారీ కటౌట్లు ఏర్పాట్లు చేశారు. సిద్ధం పేరుతో ఏర్పాటు చేసిన కటౌట్‌లు ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో రోడ్లు నిండిపోయాయి. సీఎం సభ ఎదురుగా ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు ఏర్పాటు చేసిన బెలూన్లు ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి జగన్‌పై అభిమానంతో కార్యకర్తలు తమ చేతిపై సిద్ధం టాటూలు వేయించుకుని సందడి చేశారు.



జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు



వైఎస్సార్‌సీపీ జెండాలతో మహిళల కోలాహలం



ఆత్మకూరు: బస్సుపై డ్రమ్స్ వాయిస్తున్న యువత



కనగానపల్లి: సిద్ధం సభకు బయలుదేరిన ప్రజలు



రామగిరి: ఎంసీపల్లిలో నినాదాలు చేస్తున్న మహిళలు



రాప్తాడు: సిద్ధం కటౌట్ వద్ద సెల్ఫీ దిగుతున్న అభిమానులు



ఈలలు వేస్తూ.. డ్యాన్స్ చేస్తున్న దృశ్యం



జగన్ వెంటే మేమంతా: సిద్ధం కటౌట్‌తో సందడి చేస్తున్న నాయకులు



మళ్లీ జగనే సీఎం: మహిళల విజయకేతనం



ఆత్మకూరు మండలం నుంచి సిద్ధం సభకు తరలుతున్న నాయకులు, అభిమానులు



మామయ్యను గెలిపిద్దాం: వైఎస్సార్‌సీపీ జెండాతో వస్తున్న బాలలు

నీరు, ఆహారం ప్యాకెట్ల పంపిణీ



భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రమేష్‌గౌడ్

అనంతపురం ఎడ్యుకేషన్: 'సిద్ధం' సభకు హాజరైన అశేష జనవాహినికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల సూచనలతో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ బీసీ రమేష్‌గౌడ్ అన్నం ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాయలసీమ ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకుందామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతి పేదవాడి సంక్షేమం, అభివృద్ధి కోరిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. 'సిద్ధం' సభకు తరలివచ్చిన లక్షలాదిమంది జనం చూస్తుంటే జగనన్న రేంజ్ ఎలాంటిదో మరోమారు అర్థమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా సోమశేఖరరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రమణారెడ్డి, హేమకిరణ్, హిదయతుల్లా, ఇర్షాద్, వెంకటేశ్, బెస్త వెంకటేశ్, ఆసిఫ్, దాదు, భాస్కర్, చంద్రాయుడు, మణికంఠ పాల్గొన్నారు.

సభ వద్ద పటిష్ట భద్రత



సిద్ధం సభ వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

రాప్తాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధం సభకు లక్షలాది మంది వైఎస్సార్ సీపీ శ్రేణులు, నేతలు, అభిమానులు తరలివచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఒక వైపు ట్రాఫిక్ నియంత్రిస్తూనే మరో వైపు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రజలతో మర్యాదగా మాట్లాడుతూ ఎక్కడా దురుసుగా ప్రవర్తించకుండా పోలీసు అధికారులు సిబ్బంది సంయమనంతో వ్యవహరించారు. ఏకంగా ఒక ఎస్పీ, 15 మంది అదనపు ఎస్పీలు, 29 మంది డీఎస్పీలతో పాటు సీఐ, ఆర్ఎస్ఐలు 114 మంది, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు 296 మందితో కలుపుకుని హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు, మహిళ పోలీసులు, హోంగార్డ్స్‌తో కలుపుకుని దాదాపుగా 5 వేల మంది నిత్యం పరిస్థితులను పర్యవేక్షిస్తూ బాధ్యతలను సమర్థవంతగా నిర్వర్తించారు. సుమారుగా 100కు పైగా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి, వాటిలో నుంచి లోపలికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. ప్రాంగణం వెలుపల ప్రత్యేకంగా పోలీస్ హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేశారు.

ఉచితంగా వైద్య సేవలు



సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తిని వైద్య శిబిరం వద్దకు తీసుకెళ్తున్న నాయకులు



రాప్తాడు సిద్ధం సభా ప్రాంగణంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

రాప్తాడు: రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం సభలో ప్రత్యేకంగా రెండు హెల్త్ డెస్కులు ఏర్పాటు చేశారు. సభకు తరలివచ్చిన ప్రజలకు సేవలందించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అన్ని రకాల మందులు, ప్రాథమిక వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. వృద్ధులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అక్కడ తమ ఆరోగ్య పరిస్థితిని చెక్ చేయించుకుని మందులు తీసుకున్నారు. ప్రజల కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిత్యం తపిస్తారనేందుకు ఇది నిదర్శమని పలువురు కొనియాడారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనానికి ప్రజలకు లక్షల సంఖ్యలో మజ్జిగ ప్యాకెట్లను వైఎస్సార్‌సీపీ నాయకులు అందుబాటులో ఉంచారు. పలువురు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

కార్యకర్తకు గాయాలు

రాప్తాడు: రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం సభ వద్ద అపశ్రుతి చోటు చేసుకుంది. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం ముగలిచెట్ల తండాకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటరమణ నాయక్ సిద్ధం సభకు వచ్చాడు. సభ ముగిసిన తర్వాత ఇంటికి బయలుదేరే క్రమంలో బస్సు కిందపడటంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్య కోసం తిరుపతికి రెఫర్ చేసినట్లు సమాచారం

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గుత్తి రూరల్: మండలంలోని తొండపాడులో బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మాఘ శుద్ధ నవమి ఆదివారం రాత్రి స్వామిని పెళ్లికుమారుడిగా ముస్తాబు చేసి జక్కలచెరువు గ్రామం నుంచి తొండపాడు గ్రామానికి పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకొచ్చి కొలువు తీర్చారు. ఈ సందర్భంగా జక్కలచెరువు గ్రామంలో రంగనాథ స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.